# రేషన్ కార్డుల పంపిణీ ఒక నిరంతర ప్రక్రియ

- రామన్నపేటలో రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్యే వేముల వీరేశం తీవ్ర ఆగ్రహం
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**తొలి అక్షరం/రామన్నపేట,జూలై22:** రేషన్ కార్డుల పంపిణీ ఒక నిరంతర ప్రక్రియ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు.రామన్నపేట మండలంలో మంగళవారం నూతన రేషన్ కార్డులు,కల్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ **మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్యే వేముల వీరేశం తీవ్ర ఆగ్రహం:** ఎమ్మెల్యే వేముల వీరేశం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.పది సంవత్సరాలు ఉమ్మడి నల్గొండ జిల్లాకు మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డి జిల్లా అభివృద్ధిలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.రామన్నపేట మండలంలో ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బూదిన కాలువ కాంట్రాక్టులను తన అనుచరులకు కట్టబెట్టి ఈ ప్రాంతానికి నీరు రాకుండా చేసిన ఘనత జగదీశ్వర్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు.కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్‌ను విమర్శించడమే జగదీశ్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు.తన గోతి తాను తవ్వుకున్నట్లుగా నిండు అసెంబ్లీ సాక్షిగా దమ్ముంటే గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిని బయటపెట్టాలని పదే పదే మాట్లాడడం ద్వారానే రిటైర్డ్ జడ్జితో కమిటీ వేసి జగదీశ్వర్ రెడ్డి చేసిన అవినీతిని పూర్తిస్థాయిలో బయటికి తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఆ కమిటీ కొలిక్కి వచ్చి తన అవినీతిపై ప్రభుత్వం విచారణకు ముందుకు సాగగానే తాను ఇప్పుడు ఒక నిజాయితీపరున్ని అని అనవసరంగా ముఖ్యమంత్రి తనపై కేసులు పెట్టారని గగ్గోలు పెడుతున్నారని దుయ్యబట్టారు.దమ్ముంటే చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.2004లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని గుర్తు చేశారు. నేడు 2025లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత దక్కుతుందని అన్నారు. నిజమైన లబ్ధిదారునికి, నిజమైన పేదవానికి మాత్రమే ఈ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన చరిత్ర గత ప్రభుత్వానికి లేదని విమర్శించారు. “ఎలక్షన్స్ రాగానే ఓడ మల్లన్న, ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత బోడ మల్లన్న” అన్నట్లుగా నాటి ప్రభుత్వం వ్యవహరించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనవసరంగా మాట్లాడరాదని హెచ్చరించారు. **నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు:జిల్లా కలెక్టర్ హనుమంతరావు** జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులను, నిజమైన పేదవారిని మాత్రమే గుర్తించి, ఎలాంటి అవకతవకలు లేకుండా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం ద్వారా పేదల్లో నిరుపేదలైన వారిని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం గుర్తించి, వారి ఇంటికి సన్న బియ్యం, పేదవారి ఇండ్లలో భోజనం అనే కార్యక్రమం ద్వారా తాను జిల్లా కలెక్టర్‌గా స్థానిక ఎమ్మెల్యేతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నానని, వారి బాధలను చూసి చలించి పోయానని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు అలాంటి వారిని ఎనిమిది మందిని గుర్తించి, వారికి రేషన్ కార్డు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లకు తానే స్వయంగా ముగ్గు పోసి, ఆర్థికంగా సహాయం చేసి, నేడు ఆ ఇందిరమ్మ ఇళ్లను ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ కట్టిస్తున్న చరిత్ర స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంకే దక్కుతుందని ప్రశంసించారు. పేద కుటుంబం నుంచి వచ్చిన వారికి మాత్రమే పేదల యొక్క ఆలోచనలు తెలుస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుం టున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరవేసేలా ఉండాలని తెలిపారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో లాల్ బహదూర్, ఎంపీడీవో ఏ రాములు,రామన్నపేట సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సై డి నవీన్,ఆర్ఐ రాజేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి,మాజీ జడ్పీటీసీలు పున్న లక్ష్మీ జగన్మోహన్, జినుకల ప్రభాకర్,మాజీ ఎంపీటీసీలు మహేందర్ రెడ్డి, ఎండి రెహమాన్, మాదూరి జ్యోతి, మాజీ సర్పంచులు గంగుల వెంకట రాజీరెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి,గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీ నర్సు, చిల్లర కైలాసం,ఉప్పు ప్రకాష్, ఆవుల నరసింహ,గోదాసు శిరీష, కడమంచి సంధ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్,యువజన నాయకులు చల్లా సత్య ప్రకాష్, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.